జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
బుధవారం | 11 | ఫిబ్రవరి | 2026 ♦ పేజీలు : 3

## సమాచార హక్కు చట్టంను వినియోగించుకోవాలి

♦ ఆర్టీఐ కమీషనర్ పీ.వీ.శ్రీనివాస్



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 10 ప్రజాజ్యోతి:** సమాచార హక్కు చట్టం ను వినియోగింకోవాలని ఆర్టీఐ కమీషనర్ పీ.వీ.శ్రీనివాస్ సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో మంగళవారం చట్టం పై అవగాహాన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రతీ ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు. సమాచారం అడగటం ద్వారా బాధ్యతయుతంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు తదితరులు పాల్గొన్నారు. పలువురు వివిధ సమస్యల పై వినతి పత్రాలను అందించారు. ఆర్టీఐ ద్వారా అడిగిన సమాచారం ను పూర్తిగా ఇవ్వటం లేదని జీ.సత్యనారాయణ, పసుమర్తి శ్రీనివాస్ లు కమీషనర్ కు వినతి పత్రం ను అందించారు. అదే విధంగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కోరారు. అనంతరం కమీషనర్ ను మామిడి వెంకన్న, బచ్చలకూరి నాగరాజు, కడియాల నరేష్ తదితరులు ఘనంగా సన్మానించారు.





## మునిసిపల్ పోలింగ్ కు...
# పటిష్ట ఏర్పాట్లు

- ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ
- అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు
- సత్తుపల్లి, కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ కేంద్రాలను తనిఖీ చేసి, ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** జిల్లాలో ఐదు మున్సిపాలిటీలలో పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాటు చేశామని, ప్రజలు ఎటువంటి ఒత్తిళ్లు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. నేడు మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా సత్తుపల్లి మున్సిపాలిటీకి జ్యోతి నిలయం నందు, కల్లూరు మున్సిపాలిటీకి కల్లూరు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నందు ఎన్నికల సామాగ్రి పంపిణీ,స్వీకరణ కేంద్రా

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

లతో పాటు రిసెప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం తనిఖీ చేశారు.డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో బ్యాలెట్ పత్రాలు,బ్యాలెట్ బాక్సులు,పోలింగ్ లో వినియోగించే ఎన్నికల సామాగ్రిని పరిశీలించి, పోలింగ్ సిబ్బందితో

మిగతా 2 లో...



## బాబోయ్...
# మిర్చి దొంగలు..

రాత్రికి రాత్రే పంట మాయం..
రైతులూ జర జాగ్రత్త!
అర్ధరాత్రి మిర్చి కళ్లాల్లో నుంచి పంట మాయం
రైతు కష్టాన్ని దోచుకెళ్తున్న గుర్తు తెలియని వ్యక్తులు

**రఘునాధపాలెం, ప్రజాజ్యోతి** మండలం మిర్చి దొంగలు మితిమీరిపోతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను రాత్రికి రాత్రే మాయం చేస్తూ రైతుల ఉసురు పోసుకుంటున్నారు. కళ్లాల్లో ఆరబోసిన పంటను అర్ధరాత్రి దాటిన తర్వాత పొలాల్లోకి దిగి వాహనాలను లోడ్ చేసుకుంటున్నారు. చీడ పీడలకే సగం పంట నాశనమవగా.. మిగిలిన సగం ఈ రకంగా దొంగలపాలవుతోందని మిర్చి రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.ప్రస్తుతం మార్కెట్ లో మిరప అమ్మకాలకు మంచి రేటు పలుకుతుండటంతో మిరపపై దొంగల దృష్టి పడింది. మిర్చి దొంగతనాలకు అలవాటు పడుతున్నారు.అయితే ఇప్పుడు ఆ ధరలే రైతుల పాలిట శాపంగా మారాయి. ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం చిమ్మపూడి, గ్రామంలో సోమవారం

మిగతా 2 లో...

## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశాం...

- ♦ జిల్లాలో 66 కేంద్రాలు... 35,188 మంది విద్యార్థులు.
- ♦ విజయవంతంగా ముగిసిన ప్రాక్టికల్స్ పరీక్షలు
- ♦ జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి కె.రవిబాబు



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 10 ప్రజాజ్యోతి:** ఈ నెల 25 నుంచి జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి (డీఐఈవో) కె.రవిబాబు తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో జరుగుతున్న ప్రాక్టికల్స్ పరీక్షలను మంగళవారం ఆకస్మికంగా తనీఖీ చేశారు. విద్యార్థుల ప్రయోగ పరీక్షలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు...జిల్లాలో ఇంటర్ పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు . తెలిపారు. ఈ నెల 25 నుంచి మార్చి 18 వరకు జిల్లాలో ఇంటర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొత్తం 66 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 35,188 మంది విద్యార్థులు పరీక్షలు

మిగతా 2 లో...

## ఖమ్మం జిల్లాను క్రీడా ప్రతిభకు కేంద్రంగా తీర్చిదిద్దాలి

- ♦ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ♦ రాష్ట్ర స్థాయిలో జిల్లా గౌరవం పెంచేలా క్రీడాకారుల ప్రదర్శన ఉండాలి
- ♦ సర్దార్ పటేల్ స్టేడియంలో సీఎం కప్ 2025-26 జిల్లా స్థాయి పోటీలను క్రీడాజ్యోతి వెలిగించి లాంఛనంగా ప్రారంభించిన జిల్లా కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** సీఎం కప్ 2025-26 రాష్ట్రస్థాయి పోటీలలో ఖమ్మం జిల్లాకు ప్రస్తుత సంవత్సరం కనీసం 75 మెడల్స్ వచ్చేలా క్రీడాకారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపు నిచ్చారు. జిల్లా కలెక్టర్, స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహిస్తున్న సీఎం కప్ 2025-26 జిల్లా స్థాయి క్రీడా పోటీలను మంగళవారం

మిగతా 2 లో...

## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశాం.

(మొదటి పేజీ తరువాయి...)

వ్రాయనున్నట్లు తెలిపారు. అందులో మొదటి సంవత్సరం 17,467, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 17, 721 మంది ఉన్నట్లు పేర్కొన్నారు. పరీక్ష ప్రశ్నాపత్రాలను 17 పోలీస్ స్టేషన్లలో భద్రపరచునున్నట్లు తెలిపారు. ఎస్కార్ట్ మధ్య పరీక్ష కేంద్రాలకు ప్రశ్నాపత్రాలు తరలించే ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. ప్రతీ కేంద్రంలో సీసీ కెమేరాల నడుమ పరీక్షలు జరుగుతాయని అన్నారు. 550 మంది ఇన్విజిలేటర్ల ని నియమించినట్లు తెలిపారు. పరీక్ష సమయంలో 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్ష ముగిసే వరకు జిరాక్స్ కేంద్రాలు తీస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హల్టిక్కెట్లు ను విద్యార్థులు ఆన్లైన్ లో డౌన్లోడ్ చేసుకోవచ్చునన్నారు. మాస్ కాపీయింగ్ కు పాల్పడకుండా తగిన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జంబ్లింగ్ విధానం లో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రాక్టికల్స్ బుధవారం తో పూర్తి కానున్నట్లు తెలిపారు. జిల్లా అంతటా ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా ముగిసినట్లు తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో నేలకొండపల్లి కాలేజీ ప్రిన్సిపాల్ ఎల్.వెంకటేశ్వర్లు ఉన్నారు.

## ఖమ్మం జిల్లాను క్రీడా ప్రతిభకు కేంద్రంగా తీర్చిదిద్దాలి



(మొదటి పేజీ తరువాయి...)

క్రీడా జ్యోతి వెలిగించి, ప్రారంభ సూచకంగా బెలూన్లను గాలిలో ఎగురవేసి లాంఛనంగా పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సీఎం కప్ 2025-26 క్రీడా పోటీలను గ్రామ, మండల, నియోజక వర్గ స్థాయిలో విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. పోటీలలో గెలుపొంది,జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. 44 రకాల క్రీడలలో జిల్లా స్థాయి పోటీలు జరుగుతాయని, ఇక నుంచి పోటీ మరింత ఎక్కువగా ఉంటుందని అన్నారు.క్రీడాకారులు ప్రతి ఒక్కరు బలంగా విజయం సాధిస్తామని విశ్వాసంతో జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనాలని కలెక్టర్ తెలిపారు. క్రీడలలో గెలుపోటములు సహజమని, మన వంతు వంద శాతం ప్రయత్నం చేయడం మన బాధ్యతని అన్నారు.క్రీడలలో గెలిచినప్పుడు పొంగి పోవడం, ఓడిపోయినప్పుడు కృంగిపోవడం చేయవద్దని అన్నారు. ప్రతి ఒక్కరూ తప్పని సరిగా క్రీడా స్ఫూర్తి కల్గి ఉండాలని, ఈ స్ఫూర్తి మనకు జీవితకాలంలో చాలా అంశాలలో ఉపయోగపడతాయన్నారు. గత సంవత్సరం ఖమ్మం జిల్లాకు రాష్ట్రస్థాయి పోటీలలో 47 మెడల్స్ సాధించారని, ప్రస్తుత సంవత్సరం 75 మెడల్స్ సాధన లక్ష్యంగా క్రీడాకారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.రాష్ట్ర స్థాయి సీఎం కప్ 2025-26 క్రీడా పోటీలకు ఖమ్మం జిల్లా నుంచి అత్యుత్తమ బృందాలను పంపే విధంగా క్రీడా కోచ్ లు చర్యలు తీసుకోవాలని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి క్రీడా జెండాను ఎగురవేశారు. ప్రారంభ పోటీలలో క్రీడాకారులను పరిచయం చేసుకొని, వారితో కలిసి కాసేపు వాలీబాల్ ఆడారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి టి. సునీల్ రెడ్డి,జిల్లా విద్యా శాఖాధికారిణి చైతన్య జైని, అధికారులు, క్రీడాకారులు,తదితరులు పాల్గొన్నారు.

## బాబోయ్ మిర్చి దొంగలు..

(మొదటి పేజీ తరువాయి...)

రాత్రి కళ్లాల్లో ఆరబోసిన మిర్చి పంటను దొంగలు అపహరించారు. 8 క్వింటాళ్లు అంటే సుమారు రూ. 1,60,000 వేలు విలువజేసే మిర్చిని గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు రైతు వాపోయినడు..వివరాల్లోకి వెళ్తే.. చిమ్మపూడి గ్రామానికి చెందిన జొన్న బోయిన పాపయ్య అనే రైతు ఉన్న పొలాల్లో రైతులు మిర్చిని ఆరబెట్టుకున్నారు. సోమవారం రాత్రి 10 గంటల వరకు కళ్లాల్లోనే ఉన్నారు. ఆ తర్వాత ఇళ్లకు వెళ్లి మంగళవారం వచ్చి చూడగా మిర్చి మాయమైనట్లు గుర్తించారు. దీంతో మిర్చిని దొంగులు ఎత్తుకెళ్లారని నిర్ణయానికి వచ్చాడు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. విలువైన మిర్చి పోవటంతో ఆర్థికంగా నష్టపోయానని రైతు దబోదిబో మంటున్నాడు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.ఇటువంటి తరహా దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అలాగే పోలీసులు కూడా దొంగలను త్వరగా గుర్తించి పట్టుకోవాలని, రాత్రి సమయంలో పెట్రోల్ నిర్వహించాలని, స్థానికులు కోరుతున్నారు.

# మునిసిపల్ పోలింగ్ కు పటిష్ట ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి...)

కలెక్టర్ మాట్లాడారు. ఓటర్ లకు బ్యాలెట్ పేపర్స్ ఇవ్వడం, పివో డైరీ నింపడం, అన్ని ఫార్మ్స్ ఎలా నింపాలి, ఏజెంట్స్ సిగ్నేచర్ ఎక్కడ తీసుకోవాలి, పోలింగ్ పూర్తి అయిన తర్వాత బ్యాలెట్ బాక్స్ సీలింగ్, స్ట్రాంగ్ రూం కు తరలింపు తదితర అంశాల మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలని,ఎన్నికల విధులు నిర్వహించే వారికి ఏర్పాటు చేసిన చోటనే బస చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలను విజవంతంగా పూర్తి చేసిన స్ఫూర్తితో జిల్లాలో పురపాలక ఎన్నికలను పకడ్బందీ చర్యలతో ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహిస్తామని వెల్లడించారు. ఫిబ్రవరి 11 బుధవారం జిల్లా పరిధిలో ఏదులాపురం, వైరా, మధిర, కల్లూరు, సత్తుపల్లి మున్సిపాలిటీ లలో వార్డు మెంబర్ స్థానాలకు పోలింగ్ జరుగుతుందని అన్నారు.ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, ఫిబ్రవరి 13న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలను వెల్లడిస్తామన్నారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టి,ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత కు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు కల్పించామని వివరించారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లొకేషన్స్ గుర్తించి ఆయా కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామని, సీసీ కెమెరా ద్వారా నిరంతర పర్యవేక్షిస్తామని,సెన్సిటివ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లు నియమించినట్లు కలెక్టర్ తెలిపారు.ప్రజలు ఎటువంటి ఒత్తిడులు, భయాందోళనలు లేకుండా తమ ప్రజాస్వామ్యమైన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించాలని అన్నారు. ఓటు హక్కు అందరి బాధ్యత అని, ప్రతి ఓటు విలువైనదని, ఓటర్లు అందరూ నిర్ణిత సమయానికి పోలింగ్ కేంద్రాలకు వచ్చి, ఎవరి ప్రభావానికి లోనుకాకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని కలెక్టర్ కోరారు.జిల్లాలోని 5 మున్సిపాలిటీలలో 117 వార్డులలో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు.ఎన్నికల సజావు నిర్వహణకు పూర్తిస్థాయిలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేసి, మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు వివరించారు.ఎన్నికల సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు, తిరిగి పోలింగ్ కేంద్రాల నుండి స్ట్రాంగ్ రూమ్ కు తరలింపుకు సరిపడా బస్సులను సిద్ధం చేసినట్లు, పోలీస్ ఎస్కార్టుతో బందోబస్తుకు కార్యాచరణ చేసినట్లు తెలిపారు.ఎన్నికలు ప్రశాంతంగా,స్వేచ్ఛ,న్యాయబద్ధంగా జరిగేలా అన్ని వర్గాలు సహకరించాలని కలెక్టర్ కోరారు.పోలింగ్ సిబ్బంది, అన్ని శాఖల అధికారులు, పోలీస్ శాఖ సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు, తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, ప్రత్యేక అవసరాలున్న ఓటర్లకు సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, తహసీల్దారు లక్షి ,ఎంపీడీవో చంద్రశేఖర్, మున్సిపల్ కమీషనర్లు నరసింహ,రామదుర్గారెడ్డి సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పథకాలు ప్రజల్లోకి తీసుకొని వెళ్ళండి

- ♦ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి
- ♦ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లి మున్సిపాలిటీ ఎలక్షన్ లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునుకు కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహచర మంత్రి వర్గ సభ్యులు మరియు శాసనసభ సభ్యుల సహకారంతో అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు కోరుతూ ప్రజాసలన గావిస్తూ మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇండస్ట్రియల్ పార్కులో స్థలాల కేటాయింపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్,మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు,యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ వంటి కార్యక్రమాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి తీసుకున్న నిర్ణయాలు అని అన్నారు. భారీ వరదల నివారణకు రిటైనింగ్ వాల్, వాకింగ్ ట్రాక్, చిల్డ్రన్స్ పార్క్, అండర్ గ్రౌండ్ విద్యుత్ వ్యవస్థ వంటి పనులతో భవిష్యత్తుకు పునాదులు వేస్తున్నామన్నారు. అభివృద్ధి కొనసాగాలని ఆకాంక్షిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.శ్రేణులు అందరు కలిసి కట్టుగా ఉండి విజయం వైపు పయనించాలని, పార్టీ,నాయకులు కార్యకర్తలు పార్టీ లైన్ దాటవద్దని రాబోయే రోజుల్లో పార్టీ అనేక నామినేటెడ్ పదవులు అనేకం కట్టబెట్టడానికి అధినాయకత్వం తయారుగా ఉన్నదని , పార్టీ లైన్ దాటితే కటిన చర్యలు ఉంటాయని అన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీల సాధన కోసం ఉద్యమం తప్పదు.

- ♦ టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు.



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి :** తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల సాధన కోసం ఉద్యమం తప్పదని తెలంగాణ జన సమితి జిల్లా ఇంచార్జీ గోపగాని శంకర్రావు కోరారు. కోదండరామ్ పర్యటనను విజయవంతం చేయాలని కోరుతూ మండలంలో మంగళవారం వివిధ గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలు కోసం కార్యచరణ ను రూపొందించినట్లు తెలిపారు. అందులో భాగంగానే ఈ నెల 12 న నేలకొండపల్లి లో పార్టీ పాలేరు నియోజకవర్గ సమావేశంను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశం కు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కోదండరామ్ హజరు కానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో భవిష్యత్ పోరాటాల పై రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. కావునా సమావేశం ను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు, మందడి వెంకటేశ్వరరావు, తీగ రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 12న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి.

- ♦ వామపక్ష ప్రజాసంఘాల పిలుపు.




**కారేపల్లి, ఫిబ్రవరి 10, ప్రజాజ్యోతి:** కార్మిక, కర్షక మైత్రితో కేంద్ర ప్రభుత్వ కార్మిక,రైతు, వ్యవసాయ కార్మిక సమస్త ప్రజల సమస్యలపై, హక్కులపై దాడిని ఖండిస్తూ ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వామపక్ష ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక భాగం రామ నరసయ్య భవనంలో సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయడానికి వామపక్ష ప్రజాసంఘాల నాయకుల జాయింట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కే.నరేంద్ర,వై. ప్రకాష్, అఖిల భారత రైతు కూలి సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి , ధరావత్ సక్రు డివిజన్ నాయకులు, అఖిల భారత ఐక్య రైతు సంఘం నాయకులు తేజ నాయక్, ప్రగతిశీల యువజన సంఘం PYL తెలంగాణ రాష్ట్ర నాయకులు భుఖ్య శివ నాయక్ లు మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్ బిల్లులుగా తీసుకురావడం, గ్రామీణ ప్రాంతంలో ఉపాధి కల్పించే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చి తీసుకువచ్చిన జి రామ్ జీ బిల్లు, నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతులు సంవత్సరం నరపాటు పోరాట ఫలితంగా క్షమాపణలు చెప్పి కనీసం మద్దతు ధర చట్టం తీసుకొస్తానని హామీ ఇచ్చి ఇంతవరకు అమలు జరపని పరిస్థితికి వ్యతిరేకంగా కార్మికులు కర్షకులు దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12వ తారీకున కోట్లాదిమంది పాల్గొంటున్న క్రమంలో సింగరేణి మండలంలో ఉన్న అన్ని రంగాల కార్మికులు, రైతులు,వ్యవసాయ కూలిలు ఫిబ్రవరి 12న ఒక్కరోజు సమ్మె చేసి కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అత్యంత ఐక్యతతో సమ్మె నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు.

## మునిసిపల్ ఎన్నికల పర్యవేక్షణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ
- పోలింగ్ సరళి పరిశీలన కొరకు కలెక్టరేట్ లో 5 స్క్రీన్లు ఏర్పాటు
- కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వెబ్ క్యాస్టింగ్ మానిటరింగ్ సెల్ ను పరిశీలించిన జిల్లా రెవెన్యూ అధికారిణి



**ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి** మునిసిపల్ ఎన్నికల పర్యవేక్షణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ.పద్మశ్రీ తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారిణి కలెక్టరేట్ సమావేశ మందిరం లో ఏర్పాటు చేసిన వెబ్ క్యాస్టింగ్ మానిటరింగ్ సెల్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ మాట్లాడుతూ జిల్లాలో 5 మున్సిపాలిటీలకు సంబంధించి మొత్తం 117 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలు, వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు చర్యలు చేపట్టామని తెలిపారు.పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళీ పర్యవేక్షించేందుకు మున్సిపాలిటీకి ఒకటి చొప్పున కలెక్టరేట్ లో 5 స్క్రీన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు సరిగా పనిచేస్తున్నాయో లేదో చివరిసారి క్రాస్ చెక్ చేసుకోవాలని డిఆర్ఓ సంబంధిత అధికారులకు సూచించారు.ఈ పరిశీలనలో డిఆర్ఓ వెంట జిల్లా పర్యాటక అధికారి సుమన్ చక్రవర్తి, టెక్నీకల్ మేనేజర్ హనుమా చారి, ఈడిఎం దుర్గాప్రసాద్, టెక్నికల్ టీం సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

## జీళ్లచెరువులో రక్తదాన శిబిరం..

- తుంబూరి దయాకర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని
- కాంగ్రెస్ యువవిభాగం ఆధ్వర్యంలో నిర్వహణ

**పాలేరు ఆర్.సి ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి** మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని కూసుమంచి మండలంలోని జీళ్లచెరువు గ్రామంలో యువత స్థానికి స్టార్ గార్డెన్స్ నందు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదానం శిబిరం తలసేమియా అండ్ సికెల్ సెల్ సొసైటీ బాధ్యులు గోపె వెంకటసింహాద్రి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సింహాద్రి మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల సౌకర్యార్థం శిబిరంలో సేకరించిన రక్తాన్ని అందజేయడం జరుగుతుందని తెలిపారు. తుంబూరి దయాకర్ రెడ్డి అంటే తమకు అమితమైన అభిమానం అని, ఆయనపై అభిమానం ఇలా పదిమందికి సహాయపడేలా ఉండాలనే ఉద్దేశంతో గ్రామంలోని యువత, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా 30యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు, 40కేజీల భారీ కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలకాంగ్రెస్ మైనార్టీ నాయకులు ఎండీ ఖలీం, సర్పంచ్ ఐతగాని వెంకటర



మణ, నాగేశ్వరరావు, వేంకటేశ్వర ఆలయకమిటీ చైర్మన్ అంబాల వెంకటలక్ష్మి నారాయణ, రామాలయం కమిటీ చైర్మన్ ముద్రబోయిన నాగలక్ష్మిసత్యనారాయణ, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, ఎనిమిదవ వార్డు సభ్యుడు గోపె రవి, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు కొండ శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు ఎం ఉపేందర్, ఐతగాని రంగయ్య, అంబాల లింగయ్య, గోపి సింహాద్రి, ఐతగాని ప్రభాకర్, గోపి రాంబాబు, గోపి నాగరాజు, ఐతగాని ఉపేందర్, ఐతగాని రమేష్, ఐతగాని వీరరాఘవులు, మొక్క రాము, పొట్టపెంజర పుల్లయ్య, ఐతగాని శ్రీనివాసరావు, కొండ వెంకన్న, కొండ నాగయ్య, బాలబోయిన రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఖాతాదారులు బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోండి

- గైగోళ్ళపల్లి లో ఆర్థిక అక్షరాస్యత సదస్సు
- ఖాతాదారులు ఆర్.ఈ-కెవెసి నీ బ్యాంకులో సమర్పించాలి.
- సదస్సులో ఆకట్టుకున్న కళాజాత బృందం ఆట పాట
- టీజీబీవీ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ ఎస్ అనుదీప్

**పాలేరు ఆర్.సి ఫిబ్రవరి 10 ప్రజాజ్యోతి** కూసుమంచి మండల పరిధిలోని, గైగోళ్లపల్లి గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ పాలేరు బ్రాంచ్ ఆధ్వర్యంలో, స్థానిక బస్టాండ్ సెంటర్ నందు ఆర్థిక, సాంకేతిక, అక్షరాస్యత సదస్సును నిర్వహించారు. తొలుత బ్యాంక్ అందిస్తున్న సేవలను కళాజాత బృందం కళాకారులు పాటల రూపంలో ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాలేరు బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ యస్. అనుదీప్ మాట్లాడుతూ బ్రాంచ్ లో ఖాతా ఉన్న ప్రతి ఒక ఖాతాదారుడు ఈ–కె వెసి చేపించి బ్రాంచ్ లో అందజేయాలని అన్నారు. సామాజిక భద్రత పథకాలు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, జీవనజ్యోతి పథ



కాలకు అర్హులైన ఖాతాదారులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అపరిచిత వ్యక్తులకు ఓటిపి, ఆధార్ నెంబర్ చెప్పి మోసపోవద్దని అన్నారు. డిజిటల్ మోసాలకు బాధపడుతున్న వారి పట్ల జాగరుకతతో ఉండాలని సూచించారు. ఖాతాదారులకు అండగా పాలేరు తెలంగాణ గ్రామీణ బ్యాంకు అండగా ఉంటుందని తెలిపారు. మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాలు, రైతులకు వ్యవసాయ రుణాలు, రైతుల రుణమాఫీ వంటి విషయాలపై ఆయన అవగాహన కల్పించారు. బ్యాంకు సేవలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని అన్నారు. బ్యాంకు మిత్ర బోనగిరి స్వప్న, సిబ్బంది రాములు, కళాజాత బృందము కళాకారులు శీను, శాంతారామ్, డ్వాక్రా సంఘాల సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఖాతాదారులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి సీఎం కప్ ఖో ఖో లో సత్తా చాటిన మధిర మైనారిటీ కళాశాల విద్యార్థులు



**మధిర ప్రజాజ్యోతి :** సీఎం కప్పులో భాగంగా మంగళవారం ఖమ్మం సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియం లో జరిగిన జిల్లా స్థాయి ఖో ఖో పోటీలలో సత్తుపల్లి, వైరా నియోజకవర్గ జట్టుపై విజయం సాధించి మధిర జట్టు ప్రథమ స్థానం సాధించింది.ఈ జట్టులో మధిర మైనార్టీ గురుకుల పాఠశాల కళాశాల విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయి కి ఎనిమిది మంది విద్యార్థులు ఎన్నికైనారు ఈ జట్టు లో అత్యుత్తమ ఆటతీరు కనబరిచి జట్టు విజయానికి కీలక పాత్ర పోషించారు విద్యార్థుల్ని ఉన్నతంగా తీర్చిదిద్దిన, పిడి సైదులు పి ఈ టి అనురాధలను మరియు మైనారిటీ పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ షేక్ షమీమ్ ఉపాధ్యాయులు పలువురు ప్రముఖులు అభినందనలు తెలియచేశారు.

## డ్రైనేజీ లో పూడిక తీపిస్తున్న సర్పంచ్



**కామేపల్లి ప్రజాజ్యోతి :** కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామపంచాయతీ పరిధిలోని డ్రైనేజీలో పూడిక తీపించడం జరిగింది ఈ కారక్రమంలో ముచ్చర్ల గ్రామపంచాయతీ సర్పంచ్ జాటో తులసి మరియు మూడు మహేందర్ మరియు గ్రామపంచాయతీ సిబ్బంది ద్వారా పూడిక తీపించడం జరిగింది.

## విద్యుత్ షాక్ గుర్రై ప్రాణాలు పోతున్నా పట్టించుకోని కేబుల్ యాజమాన్యాలు

- ప్రామాణికత లేకుండా అడ్డగోలుగా కేబుల్ వైర్లు.
- అనుమతులు లేని డిష్ వైర్లను తొలగిస్తాం.
- విద్యుత్ శాఖ ఇంచార్జ్ ఏఈ శ్రీజ.

**కారేపల్లి,ఫిబ్రవరి10,ప్రజా జ్యోతి:** కేబుల్ ఆపరేటర్లు సింగరేణి మండలంలో నామమాత్రంగా అనుమతులు తీసుకొని విద్యుత్ స్తంభాలకు ఇష్టా రీతిన కేబుల్ వైర్లు అమర్చి విద్యుత్ షాక్ గుర్రై మనుషులు చనిపోతున్న డిష్ యాజమాన్యాలు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. సోమవారం ఇల్లందు మండలం లలితాపురం వద్ద కేబుల్ వైర్లు అమర్చుతూ విద్యుత్ షాక్ గుర్రై మృతిచెందిన లాలయ్య సింగరేణి మండల కేంద్రంలో కేబుల్ డిస్ట్రిబ్యూటర్ దగ్గర నిత్యం డిస్ కి సంబంధించిన పనులు చేస్తున్న క్రమంలోనే డిస్ట్రిబ్యూటర్ యజమాని ఆదేశాలతోనే పనికి వెళ్ళాడని రోధిస్తూ కుటుంబీకులు తెలిపారు. సింగరేణి మండలంలో 41 గ్రామపంచాయతీలు ఉండగా గ్రామాలలోని అన్ని ఇండ్లకు కలిపి సుమారు పదివేలకు పైగా కేబుల్ డిష్ కనెక్షన్లు ఉన్నాయి. ఈ కేబుల్ వైర్లను విద్యుత్ స్తంభాలపైనే ఎక్కడికక్కడ కడుతూ కనెక్షన్ ఇవ్వటం సాధారణమే,కాగా ప్రతి కరెంటు స్తంభానికి డిష్ వైర్ కట్టాలంటే డిపార్ట్మెంట్ కు 20 రూపాయలు చెల్లించాల్సి ఉండగా కేబుల్ ఆపరేటర్లు ఊరికి సుమారు 30 స్తంభాలకు మాత్రమే అనుమతులు తీసుకొని వందలలో కనెక్షన్లు ఇచ్చి దోపిడీ చేస్తున్నారు.డిష్ వినియోగదారుల దగ్గర మాత్రం ఒక్కో కనెక్షన్ కు 350 నుండి 450 రూపాయల వరకు అక్రమంగా వసూలు చేస్తున్నారు.డిష్ వైర్ల తో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత కేబుల్ డిస్ట్రిబ్యూటర్లపై ఉందని వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

**అనుమతులు లేని డిష్ వైర్లను తొలగిస్తాం**
**––విద్యుత్ శాఖ ఇన్చార్జి ఏఈ శ్రీజ.**

కేబుల్ ఆపరేటర్లు విద్యుత్ శాఖ అనుమతులు తీసుకోకుండా విద్యుత్ స్తంభాలపై ఏర్పాటు చేసిన డిష్ వైర్లను వెంటనే తొలగించాలని లేకుంటే పూర్తిస్థాయి విచారణ చేసి అధికారులే తొలగించడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఇన్చార్జి మంగళవారం ఏఈ శ్రీజ తెలిపారు.

## ఘనంగా దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి :** రాష్ట్ర రెవిన్యూ, గృహా నిర్మాణ సమాచార శాఖ మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండలం లోని వివిధ గ్రామాలలో కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. పలు దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయంలో మహిళ నాయకురాలు పసుపులేటి శ్రీలత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి వేడుకలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో చెరుకూరి వీరభద్రం, జెర్రిపోతుల సత్యనారాయణ, యం. వెంకన్న. కురాకుల నాగేశ్వరరావు. పసుపులేటి ఉపేందర్, సుభాన్, కాసాని సతీష్, దోసపాటి శేఖర్. కడియాల నరేష్,. పాకనాటి కన్నారెడ్డి, మందడి నాగశ్రీను, ఉల్లోజి ప్రభుదాసు, మేకల ఆర్జున్ పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి.

- రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.



**పాలేరు ఆర్.సి ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి** నేడు జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు కోరారు..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ఒక్కసారి ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు.. రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ,సన్న వడ్లకు 500 రూపాయల బోనస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ,మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇల్లు,కోత్త రేషన్ కార్డులు వంటి కీలక పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నాయని తెలిపారు.. అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వమే హామీ ఇవ్వగలదు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధి దిశగా ముందుకు నడిపించండి అని పిలుపునిచ్చారు..పట్టణాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.